Digital, tmedia.net.in

ఎడిటర్ : తవనపాటి మురళీకృష్ణ

# టీ - మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 255
పేజీలు : 3
గురువారం 16.04.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

## వివాహ వేడుకలో పాల్గొన్న మార్కెట్ వైస్ చైర్మన్



**టీ మీడియా, మే9, పెబ్బేరు:** పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన క్రికెట్ అకాడమి కోచ్ శంకర్ – గాయత్రి వివాహ వేడుక శనివారం మండల పరిధిలోని వల్లపురెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ వివాహ వేడుకకు మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, రాష్ట నాయకులు గంధం రాజశేఖర్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మండల ఎస్సీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బునాధిపురం నరేండర్, యువనాయకులు ఉత్తం కిరణ్ తదితరులు పాల్గొన్నారు. వివాహ వేడుక ఆత్మీయ వాతావరణంలో జరగగా, కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంజనేయ స్వామి గరుడ స్తంభ ప్రాణ ప్రతిష్ట



**టీ మీడియా, మే 9, పెబ్బేరు:** పెబ్బేరు మండలంలోని తోమూలపల్లి గ్రామంలో బొడ్రాళ్లు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, గరుడ స్తంభ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, ఆంజనేయ స్వామి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ గ్రామంపై ఉండాలని ఆకాంక్షించారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

అలాగే ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, సేవలందించిన యువకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం ఆనందంగా ఉందని వేల్లొన్నారు.

## సంతలో దొంగతనాల నివారణపై అవగాహన సదస్సు




**టీ మీడియా, మే9, పెబ్బేరు:** తెలంగాణ రాష్ట్రంలో పేరుగాంచిన పెబ్బేరు సంతలో ఇటీవల పెరుగుతున్న దొంగతనాల నటేపలీటే పోలీసులు అప్రమత్తమయ్యారు. బైక్ చోరీలు, సెల్‌ఫోన్ దొంగతనాలు, పిక్‌పాకెటింగ్, నగదు చోరీలు పెరుగుతుండటంతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు.

పెబ్బేరు ఎస్‌ఐ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ అవగాహన సమావేశంలో ప్రజలకు పలు సూచనలు చేశారు. అపరిచితులతో సన్నిహితంగా మెలగకూడదని, తెలియని వ్యక్తులకు లిఫ్టులు ఇవ్వవద్దని, విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనినిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ సూచించారు.

ఈ కార్యక్రమంలో పోలీసులు, స్థానిక ప్రజలు, వ్యాపారులు పాల్గొన్నారు.